

## నేను నటిని కానా?

*ప్రీతి జింతా తెలుగులో ఒక వెలుగు వెలిగి చటుక్కున మాయమైపోయింది. పోనీ తమిళం, హిందీ భాషల్లోనైనా నటిస్తుందా? అంటే అదీ లేదు. ఈ మధ్య కొత్తరకం ఆర్యుమెంటు మొదలెట్టింది. నన్ను 'స్టార్'గా కలరిచ్చి...మిస్ గైడ్ చేశారు. నిజానికి నేను పెర్ఫామెన్స్ పాత్రల్నే ప్రేమిస్తాను. గ్లామర్ పాత్రలకు తప్ప పెర్ఫామెన్స్ పాత్రలకి పనికి రాదు అని నా గురించి కొంతమంది ప్రచారం చేశారు. తాత్కాలికంగా ఫీల్డుకి దూరమైనా రేపు మళ్ళీ నా పొజిషన్ నేను సంపాదించుకోలేనా? అని తనను తానే ప్రశ్నించుకుంది ప్రతిజింతా.*

రేపొద్దున పోదూగాన్లే" అంటూ నిలేశాడు.

వుండక తప్పలేదు నాకు.

ఉదయం ఎనిమిదికల్లా టిఫిను ముగించాము. వాడు స్నానం చెయ్యకుండానే డ్రెస్ చేసుకొని "ఆఫీసులో చాలా పనుందిరా! లేకపోతే ఇవాళంతా నీతోనే వుండేవాణ్ణి! డోంట్ వర్రీ! మధ్యాహ్నం భోజనానికొస్తాను. సాయంత్రం ఆఫీసుకు పోయే పనుండదు. వుయ్ షల్ ఎంజాయ్!" అంటూ గబగబా స్కూటరు స్టార్ట్ చేసుకొని వెళ్ళిపోయాడు.

"ఒళ్ళంతా చిరచిరలాడుతున్నదమ్మా! కాసిని నీళ్ళిస్తే స్నానం చేస్తాను!" అన్నాను వాడి భార్యతో.

"ముందు టౌన్లో అలా తిరిగి రండన్నయ్యగారూ! వచ్చి స్నానం చేద్దురుగాని!" అంటూ సలహా యిచ్చిందావిడ.

ఆవిడ మాటల్లోని ఆంతర్యం అంతుబట్టలేదు నాకు. అయినా ఆవిడ మాటను పాటించడమే మంచిదని బయల్దేరాను పట్టణ సందర్శనానికి.

సందులు, గొందులు దాటి పెద్ద బజారు చేరుకున్నాను.

అసంఖ్యాకంగా పిన్నలు, పెద్దలు, యువకులు, పూల దండలతో పరుగులు దీస్తున్నారు. ఎక్కడికి పోతున్నారు వీళ్ళందరూ? ఎందుకు పోతున్నారు?

ఎక్కడికో, ఎందుకో పోయే వాళ్ళ పోక ఆ పూల హారాలతో ఎందుకు పరుగులు దీస్తున్నారు?

ఎస్, నో, ఆన్సర్ల ప్రశ్నలు కావివి.

ఎవర్నయినా అడిగి తెలుసుకుంటే గాని సమాధానాలు దొరకని ప్రశ్నలు!

నాలో నేను ఓ ఐదు నిముషాలసేపు తర్కించుకున్నాను. ఇక లాభం లేదనుకొని ధైర్యం చేసి ఒక యువకుణ్ణి నిలేసి అడుగుదామని ప్రయత్నించాను. అతనికి నుంచుని సమాధానం చెప్పే ఓపిక లేదు పాపం! అదో రకంగా నా ముఖంలోకి చూచి పరుగందుకున్నాడు.

యువకులతో లాభం లేదనుకొని నడుస్తూనే ఒక మధ్య వయస్కుణ్ణి పట్టుకున్నాను.

"ఏమిటండీ విశేషం? ఈ పూల మాలలతో పరుగులేంటి? ఎక్కడికి?" అంటూ అడిగాను.

పాపం అతనూ తొందరలోనే వున్నాడు. నేనూ అతనితోబాటే వడివడిగా నడుస్తున్నాను కాబట్టి అతను కాస్త ఓర్పు వహించి చెప్పాడు.

"అయితే మీకింకా తెలీదన్న మాట!" అన్నాడతను నవ్వుతూ నా వంక చూచి.

"బొత్తిగా తెలీదు. నాకీవూరు క్రొత్త!" అన్నాను.

"అయ్యో పాపం! అలాగా?" అన్నాడు జాలిగా చూస్తూ.

ఈలోగా ఇద్దరు ముగ్గురు మమ్మల్ని తోసుకుంటూ వెళ్ళి పోయారు.

"మీరు నేనడిగిందానికి జవాబు చెప్పలేదు. ఎందుకీ సంరంభమంతా?" అన్నాను అతని చెయ్యి పట్టుకొని వెనక్కు లాగుతూ.

"నా తొందర నాది. మీ అత్రుత మీది! చంపేస్తున్నారు". అంటూ నా వంక చూశాడు. ఆ ముఖంలో విసుగు, కోసం కనిపించాయి.

"అదేదో చెప్పేస్తే నేను మీ వెంట పడనుగదా!" అన్నాను సిగ్గుపడుతూ!

"సిటీ కేబుల్లో వార్తలు వినలేదా మీరు?" అన్నాడాయన.

"మాయింట్లో కరెంటు లేదు రాత్రి నుంచీ!" అన్నాను.

"ఈవూరు కాదంటున్నారు- మా యింట్లో కరెంటు లేదంటున్నారు!" ఆశ్చర్యపడ్డాడాయన.

"రెండూ నిజమే! విషయమేంటో చెప్పండి!" అన్నాను.

'చిన్నా'ను నడి బజార్లో దారుణంగా హత్య చేశారు!" అన్నాడతను.

"ఎవరా చిన్నా! రాజకీయ నాయకుడా? సంఘ సేవకుడా?" అన్నాను.

"అబ్బ! మీకన్నీ సందేహాలేనండీ! వాడో పెద్ద గూండా! హంతకుడు, చంపి చంపి చివరకు దిక్కులేని చావు చచ్చాడు!". అంటూ నన్ను విడిపించుకొని పరుగులాంటి నడకతో వెళ్ళిపోయాడతను.

"చంపి చంపి చచ్చినవారికి పూలహారాలెందుకు?" కొత్త అనుమానం చోటు చేసుకున్నది నాలో.

ఒక అవసరం తీరితే-దాంట్లోంచి చాలాకొత్త అవసరాలు పుట్టుకొస్తాయని ఆర్థిక శాస్త్రం.

కొంతమంది వృద్ధులు కొద్దిగా నిదానంగా నడుస్తున్నారు. వాళ్లల్లో వాళ్లు మాట్లాడుకుంటున్నారు.

వాళ్ల వెనగ్గా నేనూ నిదానంగా నడిచాను.


"బతికింది కొద్ది సంవత్సరాలే అయినా గడగడలాడించాడు జనాన్ని!" అన్నారొకరు.

"తన మాటనే రాజశాసనంగా చలాయించు కున్నాడు!" అన్నారు మరొకరు.

"వాడొచ్చి అంగడి ముందు నుంచున్నాడంటే హడలి చచ్చేవాడు యజమాని "అన్నాడు

## నో డేట్స్

*'టాబూ'కి తన మార్కెట్ని ఎలా పెంచుకోవాలో బాగా తెలుసు. అప్పుడే టాలీవుడ్లో సినిమాల కోసం కమర్షియల్ డైరెక్టర్లందరికీ ఫోన్లు చేస్తూనే మరో ప్రక్క బాలీవుడ్ ప్రొడ్యూసర్లతో 'నో డేట్స్' అంటోంది. ఏ డైరెక్టరొచ్చినా నో డేట్స్ మంత్రం జపిస్తుంది. అవును మరి 'నో డేట్స్' అంటేనే కదా మోజు పెరిగేది. ఎప్పుడూ తన డిమాండ్ని పెంచుకోవడం 'టాబూ'కి లిప్స్టిక్తో పెట్టిన విద్య!*



మొదటతను.

"వాడనే యేముంది! వాడి మనిషి ఎవడొచ్చినా అదే సంగతి! కాస్తా కూస్తా యిస్తే ఒప్పుకునేవాడు గాదు. వాడడిగినంతా యివ్వాల్సిందే!" అన్నారొకరు.

బహుశా వీళ్లు గూడా బాధితులే అయివుంటారనుకున్నాన్నేను.

"అడ్డం తిరిగిన బహుమూల్ చంద్ యేమైనాడు?"

"మర్నాడు చచ్చి శవమైనాడు. వాడి అంగడిని ధ్వంసం చేశారు వాడి మనుషులు!"

"మహా దుర్మార్గుడు సుమండీ!"

"మన మంత్రి గారి దగ్గర వాడి పలుకుబడి చాలా ఎక్కువగా వుండేది!"

"ఎందుకుండదయ్యా! ఎలెక్షన్లలో వాడు, వాడి మనుషులు, ఎంత ప్రచారం చేశారు! ఎన్ని ఓట్లేయించారు! అంత మాత్రం కృతజ్ఞత చూపకపోతే ఎట్లా?"

"కృతజ్ఞత చూపాల్సింది ఓట్లేసిన వాళ్ల పట్లంగానీ, వేయించిన వాళ్ల పట్ల చూపటం సమంజసమంటారా?" అన్నాన్నేను కలగజేసుకొని.

ఆ యిద్దరూ వింతగా చూశారు నన్ను.

"వాళ్లేయించకపోతే వీళ్లు వేసేవారాయేంటి?" చీదరింపుగా అన్నాడొకాయన.

"ఎందుకు వెయ్యరు? ఇలాంటి వెధవలకు భయపడే సగం మంది ఆ ఛాయలగ్గూడా రావటం లేదు!"అన్నాన్నేను.

మాటల్లో పడి పరిసరాలను మరిచి పోయాన్నేను. హత్య జరిగిన చోటుకు వచ్చేశాం మేము. శవం చుట్టూ జనం ఈగల్లా ముసురుకొనివున్నారు. దగ్గరకు పోయి చూడాలనే కుతూహలం పెరిగింది నాకు. ఎక్కడ లేని శక్తి కూడగట్టుకొని, జనం మధ్యలోనుంచి దూరి శవం దగ్గరికి చేరాను.

మహా బీభత్సంగా వుంది దృశ్యం.

అది హత్య కాదు. చిత్ర వధ. మెడతో సహా తల దూరంగా పడివుంది. కాళ్లు, చేతులు ముక్కలు ముక్కలుగా నరకబడ్డాయి. మొండెం కూడా చిన్నాభిన్నమై వుంది. ఆ దృశ్యం చూడలేకపోయాను.

"జనాన్ని హడలగొట్టిన వాడు రూపు రేఖలు గూడా కోల్పోయి నడి బజార్లో పడివున్నాడు. రోడ్డంతా రక్తం మరకలు. ఆ మరకల మీదనే పూలహారాలు! ఒక పెద్ద గుట్టగా పడి వున్నాయి. ఇంకా పూల మాలలు విసిరి వేస్తూనే వున్నారు.

"ఇక డాక్టరు పోస్ట్ మార్టమ్ చేసే అవకాశమేముంది?" అన్నారొకరు గొంతు సవరించుకొని.

"ఇంకా ఎందుకుంచారిక్కడ-శవాన్ని?" అన్నారొకరు.

"శవం ఎక్కడుందండీ! ముక్కలు, ముక్కలయిపోతే!"అన్నాన్నేను.

"అవి గూడా మనిషి తాలూకు వస్తువులే గదా?"అన్నారొకరు.

"పోలీసులు గుర్తులు, అవీ తీసుకుంటున్నారు...అదుగో ఫోటోలు కూడా తీస్తున్నారు!"అన్నారొకరు.

"వీడియో కెమెరాలు పని చేస్తున్నాయి చూడండి!"

"అవునవును. అయినా వాళ్ల పిచ్చి కాకపోతే ఆ ముక్కలు చూస్తే ఏం తెలుస్తుందండీ!

"ఏదో! వాళ్ల ఆత్రం వాళ్లది!"

"మంత్రిగారు వస్తారట. ఆన్ ది స్పాట్ స్టడీ చేసేందుకు అన్నాడో విద్యావంతుడు.

"మంచిదే! రానివ్వండి. అంత వాడట్లాయెను-మనమనగానెంతవారము? అని అతగాడూ ఏడ్వవచ్చును."

"ఇట్లాంటి వాళ్లకు వాళ్ల అండదండలు పుష్కలంగా వుంటాయండీ!"

"వుంటాయి. వుంటాయి. ఎందుకుండవు? ఇలాంటి ఘాతుకానికి బలయిందాకా వుంటూనే వుంటాయి"

"దేనికయినా ఆత్మానుభవం కావాలండీ! దశాబ్దాలుగా మనం మొత్తుకుంటున్నా వాళ్లేమయినా చెవినేసుకున్నారా అమెరికావాళ్ళు? ఎక్కడెక్కడి టెర్రరిస్టులను పాలు పోసి పెంచారు. తీరా తమ భవనాలు కూలిపోయి- వేల కొద్దీ జనం చచ్చిం తరువాతగాని అర్థం కాలేదు వాళ్లకు"

"భీషణ ప్రతిజ్ఞలు చేస్తున్నాడు దేశాధ్యక్షుడు"


"మళ్లీ అందులో రాజకీయాలు!"

"ప్రతి వాడూ చచ్చిందాకా నేను చావన్లే అనుకుంటూ వుంటాడండీ. మన హిరణ్యాకశిపుడు, హిరణ్యాక్షుడు, రావణబ్రహ్మ- అందరూ అట్లా అనుకున్న వాళ్లే!"


"అమెరికా వాళ్లలాగే చిన్నా గూడా మహా విర్రవీగాడు. తనకెదురులేదనుకున్నాడు. చివరికేమైంది?"

అక్కణ్ణించి దూరంగా వచ్చెయ్యాలనిపించింది నాకు.

## వేరే చెప్పాలా?



'నువ్వు-నేను' చిత్రంతో ధర్మవరపు సుబ్రమణ్యం జాక్‌పాట్ కొట్టేశాడు. స్వతహాగా టాలెంటెడ్ అయిన సుబ్రమణ్యం తోకలేని పిట్ట సినిమా తీసి డిజప్పాయింట్ అయినా నువ్వు-నేను సినిమాతో నటుడిగా తనను తాను నిరూపించుకున్నాడు. సుబ్రమణ్యంలోని నటుడ్ని నూటికి నూరుపాళ్ళు ఉపయోగించుకోగలిగిన క్రెడిట్ దర్శకుడు తేజాదే! అయితే ప్రస్తుతం కామెడీలో వున్న మొనాట్‌నెస్'ని బ్రేక్ చేసి సుబ్రమణ్యం డైలాగ్ కామెడీ అందిస్తే ప్రేక్షకులు యింకా సంతోషిస్తారని వేరే చెప్పాలా?



"ఇంతలో "మంత్రిగారొస్తున్నారు. కారు దిగి పాదచారులైనారు. ఇటే వస్తున్నారు" అన్న సందడి ప్రారంభమైంది.

మంత్రిగారు వంటరిగా రాలేదు. చేతిలో పూలమాలుంది. సెక్యూరిటీ గార్డులు, స్థానిక పోలీసులు వలయంగా యేర్పడి ఆయన్ను తీసుకొస్తున్నారు.

"ప్రజా నాయకులు ప్రజల మధ్యకొచ్చేందుకు ఎంత భయపడి చస్తున్నారో చూడండి!"

"చేసుకున్న వారికి చేసుకున్నంత మహదేవ! అన్నారు"

"సెక్యూరిటీ ఎంత ఎక్కువగా వుంటే అంత గొప్ప నాయకుడని అర్థమండీ యిప్పుడు".

"ఆ రకంగా గొప్ప వాళ్లుగా చలామణి అయ్యేందుకు అవస్థపడుతున్నారు పాపం చాలామంది!"

"అసలు విషయం వదిలి ఎక్కడికో పోతున్నారు మీరు"

ముక్కుకు గుడ్డ అడ్డం పెట్టుకొని కళ్లు మూసుకున్నాడో, తెరుచుకున్నాడో తెలీటం లేదు. కళ్లకు నల్లటి అద్దాలున్నాయి. పూల మాల విసిరేశారు మంత్రిగారు. బుగ్గలు తుడుచుకున్నారు. సెక్యూరిటీ వాళ్లు భద్రంగా వెనక్కి నడిపించుకొచ్చారాయన్ను-రెండు నిమిషాల తరువాత.

"ఇంతకూ చిన్నాను చంపిందెవరయి వుంటారు?"

"ఏమో! ఎవరికి తెలుసు?"

"అతన్ని పోషించింది మనమేనని మాత్రం చెప్పగలను" ఘంటాపథంగా అన్నారొకరు బిగ్గరగానే!"

"రామ రామ! అవేం మాటలండీ! అతన్ని మనం పెంచి, పోషించామంటారా?"

"మనం కాదు. మనలోని పిరికితనం. వాణ్ణి మొగ్గలోనే తుంచేసి వుంటే వాడన్ని కిరాతకాలు చేసివుండేవాడాయేంటి? వాడి దౌర్జన్యానికి, కిరాతక చర్యలకు ఎందరు బలయిపోయారో! ఎందరు ఆడపడుచులు విధవలయ్యారో! ఎందరు పిల్లలు అనాథలయ్యారో!--- కిరాతకాలు చేసి చేసి, దానికే బలయిపోయాడు వాడు" ఆవేశంగా అన్నారొకరు.

"మన చేతగాని తనానికి ఇది ప్రత్యక్షసాక్ష్యమన్న మాట".

"ఇంతకూ హంతకులు దొరుకుతారంటారా?"

"అన్ని హత్యలు చేసి తప్పించుకున్న వాడినే హత్య చెయ్యగల వాళ్లు దొరుకుతారంటారా?"

"అవునవును. తాడి చెట్టెక్కిన వాడి తలదన్నే వాళ్లు గూడా వుంటారు!"

"అలాంటి దుర్మార్గుడు చనిపోతే లక్షణంగా తలంటి నీళ్లుపోసుకొని, పండగ జేసుకోక పూలదండలతోటి ప్రత్యక్షమయ్యారేంటి యింతమంది జనం?"అన్నాన్నేను.

అందులో ఒకరికి చాలా కోపం వచ్చింది. అరవైకి పైబడిన వృద్ధుడే ఆయన.

"జాతి పిత హత్య చెయ్యబడ్డాడని తెలియగానే దేశంలోని జనమంతా పవిత్ర స్నానాలు చేశారు తెలుసా? ఆ గౌరవం అలాంటి మహనీయులకే గాని యిలాంటి వాళ్లకు దక్కితే యేంబాగుంటుంది?"

"ఈ హత్య చేసింది గాంధీగారేనండీ!"

"భలేవాడివయ్యా! సత్యాహింసల గాంధీ-హింసకు ఎప్పుడో బలయిపోయాడు! ఇంకెక్కడి గాంధీ?"

"గాంధీ పోయినా ఆయన సత్యాహింసలు ఆచంద్రార్కం నిలిచివుంటాయండీ!"

"అవునవును. అవి శాశ్వతాలు గదా!"

"ఆ సత్యానికే ఆగ్రహం వచ్చిందిపుడు. హింసకు ప్రతి రూపంగా వున్న 'చిన్నా'ను చిన్నాభిన్నంగా చంపేసింది".

"అంటే హింసకు రోజులు తీరిపోయాయన్నమాట!"

"అంతటాయేమోగాని మనవూళ్లో మాత్రం అది నామరూపాల్లేకుండా పోతుంది. అలుగుటయే ఎరుంగని మహా మహితాత్ముడెవరో అలిగాడు. గంధర్వకార్యాన్ని సాధించాడు".

"అయితే యీ పూలమాలలన్నీ సత్యానికి, శాంతికి, అహింసకు స్వాగతం పలికేందుకు తెచ్చారన్నమాట!"

"అన్న మాటేమిటి! ఉన్న మాటే అది!"

"పూల మాలలన్నీ ఎక్కడ వేశారో చూశారు గదా! చిన్నా తలకో, కాలికో, చేతికో, మొండేనికో వెయ్య లేదు. రక్త సిక్తంగా వున్న ప్రదేశంలో పడేశారు. అంటే రక్త పాతానికి వీడ్కోలు చెప్పేందుకన్నమాట!"

"బాగుంది. వేర్ ది మైండ్ ఈజ్ వితౌట్ ఫియర్- అంటే చిత్తమెచట భయరహితమో!అన్నాడు విశ్వకవి. ఇక నుంచి మనం భయరహిత చిత్తాలతో మనుగడ సాగించవచ్చునన్న మాట!"

"భయరహిత చిత్తం కావాలంటే వెధవాలోచన్లు మానుకోవాలి. సర్వజన శ్రేయస్సును కోరుకోవాలి. అలాంటి వాడి చిత్తమే భయరహితంగానూ, శిరస్సు ఉత్తుంగంగానూ వుంటాయి".

"అంటే స్వార్థ త్యాగం కావాలంటారు!" అన్నాన్నేను. "అంత త్యాగం అవసరం లేదండీ! స్వంతలాభం కొంత మానుకో, పొరుగువాడికి తోడు పడవోయ్! అన్నాడు మనవైతాళికుడు. అంత మాత్రం చేస్తే చాలు".

"సరే, సరే. మంత్రిగారు గూడా వెళ్లిపోయారు మందీ మార్బలంతో. ఈ బీభత్సాన్ని చూస్తూ మనమెందుకు? పోదాం పదండి" తొందర చేశారొకరు.

"అవునవును. ఇంకెందుకూ పదండి". వంత పాడారు కొందరు.

నేనూ బయల్దేరాను.

హింసను హింసించిన మహానుభావులకు జోహార్లు సమర్పించాను మనసులోనే.

కృష్ణుణ్ణి ప్రక్కనపెట్టుకొని లోక కంటకుడైన నరకాసుర సంహారం చేసి ప్రజల హృదయాల్లో ఆశాదీపాలను వెలిగించింది సత్రాజితి. ఆ దీపాలారిపోకుండా ఇప్పటికీ మనం పండుగ జేసుకుంటున్నాము. హింసకు తగిన శాస్తి చేసి జన జీవనాన్ని నిష్కంటకం చేసిన మహానుభావుణ్ణి-లేక-మహానుభావులను- గుర్తుంచుకుంటూ మరో దీపావళి జరుపుకుంటే ఎంత బాగుంటుంది!

❀

## ఎంత ప్లెజెంట్‌గా చేస్తే, అంత ప్రశాంతత

చాలామంది దర్శకులు సినిమా అనేసరికి వీర టెన్షను పడిపోతారు. అయితే కోడి రామకృష్ణ మాత్రం ఏమాత్రం టెన్షను పడడు. సినిమా మేకింగ్‌లో మనం ఎంత ప్రశాంతంగా, ఎంత ప్లెజెంట్‌గా వర్క్ చేస్తే అంత ప్రశాంతత, అంత ప్లెజెంట్‌నెస్ మనకు కనిపిస్తుంది. టెన్షను పడ్డామా...టెన్షను కనిపిస్తుంది అంటాడు. (మరి తలకు గుడ్డ ఎందుకు? కట్టు కట్టినట్లు?)

